***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,** **విజయవాడ,**

గౌరవ ముఖ్యమంత్రి, **తేది : 20 జూన్, 2022.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు వామపక్ష పార్టీలు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి వామపక్ష పార్టీల తరపున**

**విషయం : కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "అగ్నిపథ్" పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ ప్రకటించాలని, యువజనులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరుతూ...**

**అయ్యా!**

కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'అగ్నిపథ్' పథకం ప్రకటించింది. భారత సైన్యంలో రిక్రూట్‌మెంట్ పద్ధతి పూర్తిగా మార్పు చేసింది. రెగ్యులర్ సైనికులను రిక్రూట్ చేసుకోవడానికి బదులు 4 ఏళ్ళ కాంట్రాక్టు పద్ధతి ప్రవేశపెట్టారు. దీనివల్ల నాలుగేళ్ళ సర్వీసు తరువాత ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా మిగిలిపోతారు. సైన్యం శక్తి సామర్థ్యాలను దెబ్బతీస్తుంది. భవిష్యత్తులో ఇది చాలా ప్రమాదకర పరిస్థితులకు తావిస్తుంది. దేశ ప్రయోజనాలకు భంగం వాటిల్లుతుంది. పెన్షన్ డబ్బు ఆదా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అమానవీయ పథకాన్ని ప్రవేశపెట్టింది.

అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా చాలా రాష్ట్రాల్లో యువతలో తీవ్ర ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగనప్పటికీ యువకులు తమ భవిష్యత్తు పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శాంతియుతంగా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దేహదారుఢ్య పరీక్షలు పూర్తయి వ్రాత పరీక్షకు సిద్ధంగా ఉన్నారు. ఈ స్థితిలో అగ్నిపథ్ పథకం ప్రకటించడంతో తమ భవిష్యత్తు పట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నారు. దేశ రక్షణను ఫణంగా పెట్టే అగ్నిపథ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యతిరేకించాలని కోరుతున్నాము. ఇప్పటికే కేరళ రాష్ట్ర ప్రభుత్వం తన నిరసన తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాసింది.

దీనికి వ్యతిరేకంగా రాష్ట్రంలో శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్న, సదస్సులు, సమావేశాలు జరుపుతున్నా పోలీసులు అరెస్టులు చేసి కేసులు పెడుతున్నారు. పరామర్శకు వెళ్లిన వారిని కూడా అరెస్టు చేస్తున్నారు. అమర్యాదగా దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఏమీ తెలియని యువకులను కూడా వదిలిపెట్టడం లేదు. వివిధ ప్రాంతాలకు చెందిన 31 మంది యువకులు గుంటూరు వస్తున్న సందర్భంలోనే రైలు నుండి దించి అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి జైలుకు రిమాండుకు పంపారు. వారి తల్లిదండ్రులకు సమాచారం లేక ఆందోళన చెందుతున్నారు. అరెస్టు చేసిన వారినందరినీ బేషరతుగా విడిచిపెట్టాలని, యువకుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాము.

కాబట్టి దేశ రక్షణకు విఘాతం కల్గించే అగ్నిపథ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

**అభివందనములతో...**

| | | |
|---|---|---|
| **(వి.శ్రీనివాసరావు)** | **(కె.రామకృష్ణ)** | **(వై.సాంబశివరావు)** |
| సిపిఐ(యం) | సిపిఐ | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(జాస్తి కిషోర్‌బాబు)** | **(కాటం నాగభూషణం)** | **(యన్.మూర్తి)** |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)** | **(బి.ఎస్. అమర్‌నాథ్)** | **(పి.వి.సుందరరామరాజు)** | **(జానకి రాములు)** |
| సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | యస్‌యుసిఐ(సి) | ఫార్వర్డ్‌బ్లాక్ | రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |